తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ే అధికారికంగా నిర్వహించింది

క్
ోవాలి
నాయక్

ఫిబ్రవరి
ని కేసీఆర్
హించిం
శంకర్‌నా
ట్టణ శివా
సంలో జరి
ట్లాడారు.
జయంతికి
క్యాజువల్
ట్టుకున్నద
యక్ ఈ
నిర్మిస్తామ

నడాన్ని ఖండించారు. ఈ భూమి ఎవరిది కాదని, ఇక్కడే ఇంతకుముందే తాను సొంతంగా గుడి నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మురళీనాయక్ నిజం తెలుసుకొని మాట్లాడాలన్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి సేవాలాల్ గుడి నిర్మించాలంటే ఎంతో సర్కారు భూమి ఉందని, అక్కడే నిర్మిస్తే బాగుంటుందన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవాలాల్ బాటలో నడుస్తూ తమ జాతి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌నాయక్, కిషన్ నాయక్, దామునాయక్, రామచంద్రు, నవీన్ నాయక్, వెన్న, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మధు

లో విద్యారంగానికి
కేటాయించాలి

ష్ట్ర విద్యా
్కంటున్న
న్ ఆశాజన
అధ్యక్షుడు
రం ఎస్ఎ
ర్యకర్తల స
హాజరై మా
భవనాల్లో
తశాలలకు

సొంత భవనాల నిర్మాణం కల నెరవేరదని, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అద్దె భవనాలకు నెలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మహేశ్, సుమంత్, చరణ్ తదితరలున్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవా

- ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్
- సొంత ఖర్చులతో సేవాలాల్ గుడి నిర్మిస్తా..
- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- జిల్లావ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు

బయ్యారం : సేవాలాల్ మహరాజ్ జయంతి పూజల్లో జడ్పీ చైర్ పర్సన్ బిందు

డోర్నకల్ : మహరాజ్ చిత్ర పటానికి పూలమాల వేస

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 : బంజరాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గురువారం పట్టణంలో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తహసీల్దార్ ఆఫీస్ నుంచి అనంతారం గుడి వరకు బంజరాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంత్‌సేవాలాల్ సత్యం, అహింసామార్గంలో నడిచి గిరిజనులను చైతన్యం చేశారని అన్నారు. ప్రతి గిరిజన బిడ్డ ఆనందంగా సేవాలాల్ జయంతిని జరుపుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అన్ని విధాల తోడ్పాటును అందిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయన్నారు. అంతకు ముందున్న ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించలేదన్నారు. ఇందుకోసం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. తొమ్మిది సంవత్సరాలు ఈ ప్రాంతంలో సూర్యచంద్ర ట్రస్ట్ ఆద్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వం నుంచి సహాయం తీసుకోకుండా తన సొంత ఖర్చులతో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మించి జాతికి అంకితం చేస్తానన్నారు. గిరిజనులు ఐక్యంగా జయంతి ఉత్సవాలను నిర్వహించాలన్నారు. జడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్యా ఉమా, లూనావత్ అశోక్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఏఎస్సీ చెన్నయ్య, డీడీ ఎర్రయ్య, డీఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్సవాల్లో హై టెన్షన్
పట్టణంలో భారీ బందోబస్తు

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో హై టెన్షన్ నెలకొన్నది. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి దాదాపు పదేళ్లుగా సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయంతి ఉత్సవాలు, సేవాలాల్ గుడి కోసం అనంతారం సమీపంలో నలుగురు సభ్యులతో సూర్యచంద్ర ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ పేరుతోనే అనంతారం గ్రామంలో సేవాలాల్ గుడి నిర్మాణం జరుగుతున్నది. నూతనంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే మురళీనాయక్, అతడి అనుచరులు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, అతడి అనుచరులు అనంతారం వద్దే సేవాలాల్ జయంతిని చేసేందుకు సిద్ధపడడంతో పట్టణంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆనవాయితీగా ప్రతి ఏడాది భోగ్ బండారో కార్యక్రమాన్ని 12 గంటలలోపు నిర్వహించేవారు. కానీ, అప్పటికీ ఎమ్మెల్యే మురళీనాయక్ గుడి వద్దకు రాకపోవడంతో గుడి ఆవరణలో సాధువులతో కలిసి భోగ్‌బండారో నైవేద్యం ఇస్తుండగా ఎమ్మెల్యే అనుచరులు ఘర్షణకు దిగారు. అక్కడే ఉన్న పోలీసులు వారికి సర్ది చెప్పి పంపించారు. అనంతరం ఎమ్మెల్యే మురళీనాయక్ వచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అక్కడే ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సభ సమావేశంలో మొదటగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను వేదిక పైకి పిలిచారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను వేదిక పైకి పిలుస్తుండగా ఎమ్మెల్యే మురళీనాయక్ అనుచరులు మాజీ లను వేదికపైకి పిలవొద్దని వద్దని ఆందోళనకు దిగారు. ఈక్రమంలో పోలీసులు, అధికారులు ఆందోళన కారులు సర్ది చెప్పి సమావేశాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ఈ భూమి తనకు ఎవరూ ఇవ్వలేదని, ఎవరి పొత్తు కాదని, గుడిని సొంతంగా తానే నిర్మించి ఇస్తాననడంతో ఎమ్మెల్యే మురళీనాయక్ అనుచరులు ఒక్కసారిగా లేచి ఘర్షణకు దిగారు. వారికి పోలీసులు సర్ధి చెప్పి సమావేశాన్ని యథావిధిగా కొనసాగించారు.

సేవాలాల్ అడుగుజాడలే యువతకు ఆదర్శం

బయ్యారం : సేవాలాల్ అడుగుజాడలే నేటి బంజారా యువతకు ఆదర్శం కావాలని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బయ్యారంలో సేవాలాల్ గుడి నిర్మాణానికి కృషి చేయాలని, తన వంతుగా నెల వేతనం ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదీయా సుల్తానా, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తాత గణేశ్, మాజీ ఎంపీపీ జయశ్రీ, ఎంపీటీసీ మోహన్‌జీ, సేవాలాల్ జయంతి కమిటీ సభ్యులు శ్రీకాంత్‌నాయక్, రవినాయక్, భద్రూనాయక్, నాగు, రుప్లానాయక్, భావ్‌సింగ్ పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గురువారం మల్లాయకుంటతండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం అంగోత్ రమేశ్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రేణుక, తండా వాసులు సురేశ్, సాయి కృష్ణ, మంగు పాల్గొన్నారు. డోర్నకల్ శివారు శివాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ వైర్మన్ వాంకుడోత్ వీరన్న, మాజీ సర్పంచ్ బీ పాండూనాయక్, సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బాలూనాయక్ పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

గూడూరు: గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గురువారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అంగోత్ ధర్మానాయక్, గౌరవ అధ్యక్షుడు భూక్యా బాలూనాయక్, బాధ్యులు సురే శ్, గురస్వామి వాల్యానంద, కొమ్మాలు, రాముడు, శ్రీనివాస్, వీరన్న, వనజ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల : మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం బంజారా సంఘం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మాలోత్ శివ, రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ ఈరూనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగావత్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి భోజ్యానాయక్ బాలాజీ, భద్రు, బుచ్చ, ఎంపీటీసీ వెంకట్ లాల్, నాగేశ్వరావు, దుర్గాప్రసాద్, గుండా వెంకటరెడ్డి, కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొర్రూరు : విద్యార్థులతో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ రాములు

సంత్ సేవాలాల్ బోధనలు అనుసరించాలి

తొర్రూరు: గిరిజన ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గాన్ త్వ డిగ్రీ కళాశాల రు. గురువారం డిగ్రీ కళాశాలలో పురస్కరించుకొ ఆధ్యాపకుడు వీ చిన కార్యక్రమ సంత్ సే వాల కళాశాల ఐక్యూ వెంకటరమణ, చార్జి రమేశ్, కళా డీ సునీత, కళా పీ రోహిణి, ఎన్ సూపరింటెండెం దేవేందర్, చేతి

స్వార్థ

మహబూబాబా ప్రతి ఒక్కరూ గిరిజన సామా అధ్యక్షుడు గుగు గురువారం ఆం జయంతిలో భ పెన్నులు, బుక్స్ పంపిణీ చేశార హుస్సేన్, బావు

కేసముద్రం : గి సేవాలాల్ జయ ద్రంలో ఘనం స్రూనాయక్, బానోత్ వెంకన్న గణేశ్, భూక్య

చిన్నగూడూ సంత్‌సేవాలాల్ గా నిర్వహించా ఇష్ట దైవానికి సంఘ నాయక ట్య, జగన్, భ

ోక్‌కు జాతీయ పురస్కారం

భవరి 15
క్టర్ పరికి
రోజులపా
హించారు.
హోమియో
ం దులను
సేవలకు
్‌లో సత్య
యన్ ఇని
లో డాక్టర్
తీయ పుర

హుస్సేన్ చేతుల మీదుగా పురస్కారం అందకుంటున్న పరికిపండ్ల అశోక్

సేవాలాల్ గొప్ప సమాజ సేవకుడు

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, ఫిబ్రవరి 15 : సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సమాజ సేవకుడని, వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ కోరారు. సేవాలాల్ జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ అంటే ధర్మానికి ప్రతి రూపమని, గిరిజనులకు దిశానిర్దేశంచేసిన మహోన్నత కారణజన్ముడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు ఎర్రయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

పాఠశాలకు పూర్వ విద్యార్థి కంప్యూటర్ బహూకరణ

నర్సింహులపేట, ఫిబ్రవరి 15 : మండలంలోని పెద్ద నాగారం ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లను గురువారం బహూకరించాడు. పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థి అయిన అజ్మీరా నాగయ్య రూ. 25 వేలు విలువ చేసే కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జానకీసుమన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డీ సికిందర్, రవి, లచ్చు, నగేశ్, భాగ్య లక్ష్మి, రాజు, బాలవేను, మల్లయ్య, శ్యామల పూర్వ విద్యార్థులు మధు, లింగమల్లు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేస్తున్న

ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డి అవసరం

పెద్దవంగర, ఫిబ్రవరి 15 : ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పక అవసరమని ఎంపీడీవో వేణుమాధవ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో వ్యక్తిగత మరుగుదొడ్లను ఫొటో క్యాప్చరింగ్‌లో భాగం పరిశీలించారు. మురుగుదొడ్లు నిర్మాణం చేపట్టిన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకన్న, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

త్రివేణి (ఫైల్)

గార్ల, ఫిబ్రవరి 15: పెద్దకిష్టాపురం గ్రామ పంచాయతీ చంద్రగిరిలో బాలిక అదృశ్యమైంది. ఎస్సై జీ నత్కుమార్ కథనం ప్రకారం.. పెద్దకిష్టాపురం గ్రామ పంచాయతీ చంద్రగిరికి చెందిన గంగావత్ త్రివేణి ఈ నెల 14న రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయినది. తల్లిదండ్రులు బంధువులు, స్నేహితులు ఇళ్లలో వెతికినా ఆచూకీ దొరుకలేదు. తండ్రి మల్సూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రామ్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న రవీందర్

చైర్మన్‌ను కలిసిన కమిషనర్

మహబూబాబాద్, ఫిబ్రవరి 15 : మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిని తన నివాసంలో నూతనంగా విధుల్లో చేరిన మున్సిపల్ కమిషనర్ ఎన్ రవీందర్ గురువారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

తాగి వాహనం నడుపొద్దు..

చిన్నగూడూరు: తాగి వాహనం నడిపితే చర్యలు ఉంటాయని ఎస్సై జాన్సీ అన్నారు. మండల కేంద్రం శివారు చిన్నగూడూరు-మహబూబాబాద్ రహదారిపై గురువారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెల్లం, గుడుంబా తదితర నిషేధిత వస్తువు లు విక్రయించే వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు.

సమాచారం అందించాలి..

నర్సింహులపేట: గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై గంధ్రాతి సతీశ్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో పిల్లల్ని ఎత్తుకెళ్లే ముఠా తిరుగుతోందని తప్పుడు వార్త వస్తోందన్నారు, ఏవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌స్టేషన్, డయల్ 100కు ఫోన్ చేసి, సమాచారం ఇవ్వాలన్నారు.

సీఎంఆర్ త్వరగా అందించాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 15 : ఈ నెలాఖరులోగా సీఎంఆర్ రైస్‌ను అందజేయాలని జిల్లాలోని రైస్ మిల్లర్లను కలెక్టర్ అద్వైత్ కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి మిల్లర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2022-23 వానకాలానికి సంబంధించి లక్షా56వేల737 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లు అందించాల్సి ఉందన్నారు. 90శాతం పూర్తికాగా, మిగిలిన 10 శాతం 10,919 మెట్రిక్ టన్నులు ఈ నెలాఖరులోగా అందజే యాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫొరసరఫరాల అధికారి రాజేందర్, మిల్లర్లు, సివిల్‌సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

డోర్నకల్, ఫిబ్రవరి 15 : రాముతండా గ్రామ పంచాయతీ పరిధిలోని లకావత్ తండాకు చెందిన రైతు, మాజీ ఉపసర్పంచ్ ఎల్ సోమ్లా(55) బుధవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సోమ్లా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దాడి కేసులో ముగ్గురికి ఏడాది జైలు

నెల్లికుదురు, ఫిబ్రవరి 15 : మండలంలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఏడాది శిక్ష, జరిమానా విధించినట్లు కే క్రాంతి కిరణ్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మాట్లాడుతూ.. 2015లో బంజర గ్రామంలో తుమ్మచెట్లు నరికిన విషయంలో అప్పటి సర్పంచ్ నీలకుర్తి వెంకట్‌రెడ్డి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన గుండెపాక సోమనర్సయ్య, గుండెపాక యాదయ్య, గుండెపాక ప్రభాకర్ దుర్భాషలాడుతూ దాడిచేసి గాయపర్చారు. దీంతో వెంకట్ రెడ్డి 2015లో నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసును పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి సరిత ఏ1-1 గుండెపాక సోమనర్సయ్య, ఏ2-గుండెపాక యాదయ్య, ఏ3- గుండెపాక ప్రభాకర్‌కు ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు కానిస్టేబుల్ రాంబాబును తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ సంజీవ, క్రాంతి కిరణ్ అభినందించారు.

ఆదర్శగా నిలవాలి...

కమ్యూనిటీ హాల్ ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం, ఫిబ్రవరి 15 : పద్మశాలీలు అందరికీ ఆదర్శంగా నిలవాలని జడ్పీచైర్ పర్సన్ అంగోత్ బిందు అన్నారు. మండల కేంద్రంలో భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూ.40లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కమ్యూనిటీ భవన కోసం నిర్వహణ కమిటీ చేసిన కృషి మరువలేదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ శైలజారెడ్డి, ఎన్డీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పద్మశాలి సంఘం జిల్లా కమిటీ వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేశ్, పాపా గౌరవ అధ్యక్షుడు అశోక్, మహిళా అధ్యక్షురాలు సునీత, మండల అధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షుడు చందారామకృష్ణ పాల్గొన్నారు.

గుడి స్థలాన్ని ఆక్రమిస్తామంటే ఊరుకోం..

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 : ఎమ్మెల్యే మురళీనాయక్ సేవాలాల్ గుడి స్థలాన్ని ఆక్రమిస్తామంటే ఊరుకునేది లేదని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ గుగులోత్ భీమానాయక్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎమ్మెల్యే మురళీనాయక్ ఏ రోజైనా సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నాడా.., లంబాడా జాతి కోసం ఎప్పుడైనా పోరాటం చేశారా అని ప్రశ్నించారు. లంబాడా జాతిని విచ్ఛినం చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నాడని, మరోసారి ఇలా మాట్లాడితే గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎల్‌హెచ్ పీఎస్‌ను పోటీలో నిలబెడుతామన్నారు.

కేసముద్రం: రవిచంద్రను అభినందిం

ఎంపీ రవిచంద్రను కలి

కేసముద్రం , ఫిబ్రవరి 15: రాజ్యసభ
ద్రను మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రం
యాకయ్య, ఎంపీటీసీ ధరావత్ రవి
చంద్రను మళ్లీ బీఆర్ఎస్ రాజ్యసభ అ
ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రవిచంద్రకు రాజ్యసభ సభ్య

నెల్లికుదురు : మండలకేంద్రానికి చె
రాజ్యసభ సభ్యుడి అభ్యర్థిగా కేటాయిం
న్నట్లు బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్ర
పారు. గురువారం మండలకేంద్రంలో
డుతూ మన ప్రాంతవాసికి రాజ్యసభ
ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘ

సార్వత్రిక సమ్మెకు య

తొర్రూరు, ఫిబ్రవరి 15 : దేశవ్యా
ధ్యాయ సంఘాల పోరాట కమిటీ తొర్ర
మద్దతు ఇస్తుందని ఉపాధ్యాయ సంఘ
స్పీసీ) జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మ
పారు. గురువారం డివిజన్ కేంద్రంలో
నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వా
త్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరే
ఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘ
సార్వత్రిక సమ్మెను యూఎస్పీసీ పక్షాన
న్నారు. ఎన్ఈపీ 2020ని ఉప సం
చేస్తూ సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత
తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర
భిక్షపతి, కొలుపుల శ్రీనివాస్, ఐలయ్య
బాలాజీ, రవీందర్, శ్రీనివాస్, సురేశ్,
ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు

దరఖాస్తుల ఆ

మహబూబాబాద్, ఫిబ్రవరి 15 : మ
రంలో నీతి ఆయోగ్ సంస్థ ఆస్పిరేషన్‌ల
గానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు
గురువారం ఒక ప్రకటనలో తెలిపారు
నెలకు రూ.55 వేల చొప్పున పారి
ఒప్పంద పద్ధతిలో పో స్టు గ్రాడ్యుయేష
టేషన్ స్కిల్స్, సోషల్ మీడియా వినియో
స్కిల్స్‌లో ఏదేని రం గంలో పని చేసిన
ఇంగ్లిష్ భాషలతోపా టు స్థానిక భాషపై
21 చివరి తేదీ అని అన్నారు.

తెలంగాణ
ఫైడ్స్
D
ందు వృద్ధులను,
ర్చులు కావలెను.
o 18K, ఏజెంట్
9640258899.
NT-319437
NAME
o. 13-3-97/3,
arangal, TS.
n as MIRZA
akoob Baig.
NT-311759
. 13-3-97/3,
arangal, TS.
as RAFEEQ
Afzal Baig.
NT-311759
క
ముందు తగిన
చిగా పాఠకులకు
బుతున్న లేదా
స్తే తెలంగాణ
ాంక్ అకౌంట్ల
జట్ చేయవద్దు.
లరు.
l Ads
552
A
563
618
213
556
557
558
ALPALLY
559
135
AD
554
565